# సామెతలు 19వ అధ్యాయము

బుద్ధిహీనుడైన తన పెదవులతో మూర్ఖముగా మాటలాడు వానికంటె, యథార్థముగా ప్రవర్తించు దరిద్రుడే శ్రేష్ఠుడు

2 ఒకడు తెలివి లేకుండుట మంచిదికాదు. త్వరపడి నడచువాడు దారి తప్పిపోవును. ఒకని మూర్ఖత వాని ప్రవర్తనను తారుమారు చేయును

3 అట్టివాడు హృదయమున యెహోవామీద కోపించును.

4 ధనముగలవానికి స్నేహితులు అధికముగానుందురు. దరిద్రుడు తన స్నేహితులను పోగొట్టుకొనును

5 కూటసాక్షి శిక్ష నొందకపోడు. అబద్ధములాడు తప్పించుకొనడు.

6 అనేకులు గొప్పవారి కటాక్షము వెదకుదురు. దాతకు అందరు స్నేహితులే

7 బీదవాడు తన చుట్టములందరికి అసహ్యుడు. అట్టివానికి స్నేహితులు మరి దూరస్థులగుదురు వాడు నిరర్థకమైన మాటలు వెంటాడువాడు

8 బుద్ధి సంపాదించుకొనువాడు తన ప్రాణమునకు ఉపకారి. వివేచనను లక్ష్యము చేయువాడు మేలు పొందును.

9 కూటసాక్షి శిక్షనొందకపోడు. అబద్ధములాడువాడు నశించును

10 భోగముల ననుభవించుట బుద్ధిహీనునికి తగదు. రాజులనేలుట దాసునికి బొత్తిగా తగదు

11 ఒకని సుబుద్ధి వానికి దీర్ఘశాంతము నిచ్చును. తప్పులు క్షమించుట అట్టివానికి ఘనతనిచ్చును

12 రాజు కోపము సింహగర్జనవంటిది. అతని కటాక్షము గడ్డిమీద కురియు మంచు వంటిది

13 బుద్ధిహీనుడగు కుమారుడు తన తండ్రికి చేటు తెచ్చును. భార్యతోడి పోరు ఎడతెగక పడుచుండు బిందువులతో సమానము

14 గృహమును విత్తమును పితరులిచ్చిన స్వాస్థ్యము. సుబుద్ధిగల భార్య యెహోవా యొక్క దానము

15 సోమరితనము గాఢనిద్రలో పడవేయును. సోమరివాడు పస్తు పడియుండును

16 ఆజ్ఞను గైకొనువాడు తన్ను కాపాడుకొనువాడు. తన ప్రవర్తన విషయమై అజాగ్రత్తగా నుండువాడు చచ్చును

17 బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు. వాని ఉపకారమునకు ఆయన ప్రత్యుపకారము చేయును

18 బుద్ధి వచ్చునని నీ కుమారుని శిక్షింపుము. అయితే వాడు చావవలెనని కోరవద్దు

19 మహా కోపియగువాడు దండన తప్పించుకొనడు. వాని తప్పించినను వాడు మరల కోపించుచునే యుండును

20 నీవు ముందుకు జ్ఞానివగుటకై ఆలోచన విని ఉపదేశము అంగీకరించుము.

21 నరుని హృదయములో ఆలోచనలు అనేకములగుగా పుట్టును. యెహోవా యొక్క తీర్మానమే స్థిరము
22 కృప చూపుట నరుని పరులకు ప్రియునిగా చేయును. అబద్ధికునికంటె దరిద్రుడే మేలు.
23 యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జీవసాధనము. అది కలిగినవాడు తృప్తుడై అపాయము లేకుండ బ్రదుకును
24 సోమరి పాత్రలో చెయ్యి ముంచునేగాని తన నోటికి దాని తిరిగి ఎత్తనైన ఎత్తడు
25 అపహాసకులు దండింపబడగా చూచి జ్ఞానము లేనివారు జ్ఞానము నొందుదురు వివేకులను గద్దించినయెడల వారు జ్ఞానవృద్ధి నొందుదురు
26 తండ్రికి కీడుచేసి తల్లిని తరిమివేయువాడు, అవమానమును అపకీర్తిని కలుగజేయువాడు
27 నా కుమారుడా, తెలివి పుట్టించు మాటలను నీవు మీరగోరితివా? ఉపదేశము వినుట ఇక మానుకొనుము.
28 వ్యర్థుడైన సాక్షి న్యాయము నపహసించును. భక్తిహీనుల నోరు దోషమును జుర్రుకొనును
29 అపహాసకులకు తీర్పులును బుద్ధిహీనుల వీపులకు దెబ్బలును నియమింపబడినవి.

# Proverbs 19

1 Better is the poor that walketh in his integrity, than he that is perverse in his lips, and is a fool.

2 Also, that the soul be without knowledge, it is not good; and he that hasteth with his feet sinneth.

3 The foolishness of man perverteth his way: and his heart fretteth against the LORD.

4 Wealth maketh many friends; but the poor is separated from his neighbour.

5 A false witness shall not be unpunished, and he that speaketh lies shall not escape.

6 Many will intreat the favour of the prince: and every man is a friend to him that giveth gifts.

7 All the brethren of the poor do hate him: how much more do his friends go far from him? he pursueth them with words, yet they are wanting to him.

8 He that getteth wisdom loveth his own soul: he that keepeth understanding shall find good.

9 A false witness shall not be unpunished, and he that speaketh lies shall perish.

10 Delight is not seemly for a fool; much less for a servant to have rule over princes.

11 The discretion of a man deferreth his anger; and it is his glory to pass over a transgression.

12 The king’s wrath is as the roaring of a lion; but his favour is as dew upon the grass.

13 A foolish son is the calamity of his father: and the contentions of a wife are a continual dropping.

[14]House and riches are the inheritance of fathers: and a prudent wife is from the LORD.

[15]Slothfulness casteth into a deep sleep; and an idle soul shall suffer hunger.

[16]He that keepeth the commandment keepeth his own soul; but he that despiseth his ways shall die.

[17]He that hath pity upon the poor lendeth unto the LORD; and that which he hath given will he pay him again.

[18]Chasten thy son while there is hope, and let not thy soul spare for his crying.

[19]A man of great wrath shall suffer punishment: for if thou deliver him, yet thou must do it again.

[20]Hear counsel, and receive instruction, that thou mayest be wise in thy latter end.

[21]There are many devices in a man's heart; nevertheless the counsel of the LORD, that shall stand.

[22]The desire of a man is his kindness: and a poor man is better than a liar.

[23]The fear of the LORD tendeth to life: and he that hath it shall abide satisfied; he shall not be visited with evil.

[24]A slothful man hideth his hand in his bosom, and will not so much as bring it to his mouth again.

[25]Smite a scorner, and the simple will beware: and reprove one that hath understanding, and he will understand knowledge.

[26]He that wasteth his father, and chaseth away his mother, is a son that causeth shame, and bringeth reproach.

[27]Cease, my son, to hear the instruction that causeth to err from the words of knowledge.

[28]An ungodly witness scorneth judgment: and the mouth of the wicked devoureth iniquity.

[29]Judgments are prepared for scorners, and stripes for the back of fools.